REGD. NO. H 18 | ఏడి।ప్రతి 0–30 పై. | 6–9–68 శుక్రవారం

రైసుమిల్లు సామానులు
—తక్కువధరకు లభించును—
సాధు నారాయణరావు అండ్ కో.,
సంతపేట :: నెల్లూరు.
ఫోన్: 417
బాల్ బేరింగులు— బెల్టులు, కోతమిషన్‌బ్లేడు విక్రేతలు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 36

6–9–68 శుక్రవారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
ది డర్టీ డజన్
The Dirty Dozen
రెండవ ప్రపంచయుద్ధంలో నాజీలను హడలెత్తించిన వీరసైనికగాథ

# మెట్టతాలూకాలలో వర్షం అరపదునుకూడా లేదు!

## సాగుపనులు సాగవు : కరువుతీరదు

జిల్లాలో 2 తేదివర్షం ప్రారంభమైంది. కాని అది పేరుకు వర్షమేకాని, సాగుకు కాని, నీటి కొరత తీర్చడానికి కాని వుపయోగపడేదికాదు. 1 తేది నుండి 5 వ తేదీ వరకు నెల్లూరు, కోవూరు తాలూకాలలోనైనా షుమారు రెండు పదున్లవర్షం కురిసిందికాని, మెట్టతాలూకాలలో అరపదునుకూడాలేదు. ఒక్క దర్శిలోమాత్రం ఒకపదునువర్షం వున్నది. ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో వివిధతాలూకాల వర్షపాతం వివరం ఇదీ– అధికారికంగా.

| | ఆగస్టు (మిల్లిమీటర్లలో) | సెప్టెంబరు |
|---|---|---|
| నెల్లూరు | 12.9 | 48.2 |
| కోవూరు | 7.2 | 53.8 |
| గూడూరు | 13.6 | 9.6 |
| సూళ్ళూరు పేట | 28.6 | 36.0 |
| వెంకటగిరి | 14.4 | 6.2 |
| రాపూరు | 22.8 | 15.8 |
| ఆత్మకూరు | — | 7.2 |
| ఉదయగిరి | — | — |
| కనిగిరి | 8.9 | 16 6 |
| పొదిలి | — | 10.9 |
| దర్శి | 32.0 | 26.4 |
| కందుకూరు | 5.0 | 13.6 |
| కావలి | 2.2 | 13.6 |


### క్షామ వార్తలు

25.4 మిల్లిమీటర్లు ఒక పదునుగా పరిగణించాలె).

నెలంతటిమీద లెక్కచేస్తే అరపదునో, పదునో లెక్కకు రావచ్చుకాని, ఒక్కసారి లేదు. ఒక్కసారి ఒక్క పదునైనా కురవనిదే దుక్కులకు పదును చాలదు; మిగిలి నగిలి వున్న పైర్లు బ్రతకడానికి చాలదు. అదీగాక ఒక్కదర్శి, సూళ్ళూరు పేటలను మినహాయిస్తే, మిగిలిన మెట్టతాలూకాలలో అరపదును దినుకులు లేవు. ఇకముందేమైనా ఎక్కువగా కురిస్తేతప్ప, ఈ వర్షం వల్ల ప్రయోజనం శూన్యం; ఈ నాలుగు దినుకులవల్ల సాగుపనులూ సాగవు; మంచినీటి కరువూ తీరదు. మిడిసికాస్తున్న ఎండలు పోయి, చల్లబడిందనుకోవడం తప్పితే, ఇంకేమి వుపయోగం కనబడడం లేదు.

నెల్లూరు, కోవూరు డెల్టాలో ఫిల్టర్
—కొరవ 7 వ పేజీలో

ఎండి నెర్రెలుబాసిన నెల్లూరు చెరువు



నెల్లూరుచెరువు (స్వర్ణాలచెరువు అని ప్రబంధకవులు కీర్తించినచెరువు) ఎండిపోవడమంటే అదొక ప్రళయానికి సంకేతమేననుకోవాలి. ఎందుకంటే, పెన్ననీటిలో మొదటిహక్కు ఈ చెరువుది. ఏనాడూ ఎండింది లేదు; ఈనాడుచూడండి నీటిచుక్కలేకుండా ఎండి, నెర్రెలుబాసి, ఎంతగా వెలవెలబోయివున్నదో!

—ఫోటో: పి. వేణుగోపాలరెడ్డి (చిత్రకళానికేతన్)

## ఢిల్లీలో కనిగిరి చెరువు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గతవారంలో ఢిల్లీకిపోయినపుడు, పత్రికా విలేఖరులను పిలిచి, ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న దారుణ కాటకపరిస్థితులను వివరించారు. అంతేలతో వాస్తవ పరిస్థితులు కండ్లకు కట్టేటట్లు చేశారు.

ఈ సందర్భంలోనే వారు, క్షామ తీవ్రతను వివరించుటకు, నెల్లూరు జిల్లాలోని కనిగిరి రిజర్వాయరుకూడా ఎండిపోయిందని వుదహరించారు.

నిజమే! కనిగిరి రిజర్వాయరు ఎండిపోవడమనేది అసాధారణ విషయమే. మెట్టూరు రిజర్వాయరు కట్టకముందు, అవిభక్త మద్రాసురాష్ట్రంలోనే కనిగిరి రిజర్వాయరు పెద్దది. అటువంటి రిజర్వాయరే వట్టిపోవడం అనేది ఈవిటి దారుణ కాటకస్థితికి ప్రత్యక్ష నిదర్శనం గదా!

V. T. C. FUNDS [P] Ltd.,
LEADING CHIT FUND TRADERS,
H. O. BANGALORE-1, Phone No. 71708.
Administrative Office: 166-Seppings Road, BANGALORE-1. PHONE: 29495.
★ ★ ★
Branch office: GUDUR—Phone No. 201.
Wanted Development officer and Canvassing Agents in our Gudur office having good experience for developing business. Cash security is essential. Apply to the: MANAGER, V. T. C. Funds (P) Ltd., 10/3 Hospital Road, GUDUR.

మధురమైన మాంసాహార భోజనానికి
నెల్లూరులో మార్గదర్శకత్వం వహించిన
హోటల్ మంజు
పంచమ వార్షికోత్సవం – సెప్టెంబరు–5.
కాలం గడుస్తున్నకొద్దీ నిత్యనూతనంగా మిమ్ములను అలరిస్తున్న హోటల్ మంజుకు ఐదేళ్ళునిండినవి.
ఈ శుభసమయాన మా ఆదరాభిమానులకు యివే మా
★★★★ శుభాకాంక్షలు ★★★★
మిద్దెమీద
మంజు–అప్సర
ట్రంకురోడ్డు (జొన్నలగడ్డవారివీధి) నెల్లూరు
కె. రామచంద్రారెడ్డి అండ్ సన్సు - ప్రొప్రయిటర్స్.
ఫోన్ :: 522.

